క్లుప్తంగా

కనిగిరిలో వైఎస్సార్ సీపీ విజయ దుందుభి

● ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్


బుర్రా మధుసూదన్ యాదవ్

కనిగిరి రూరల్: పంచాయతీ ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మద్దతుదారులే రాష్ట్రంలో విజయకేతనం ఎగుర వేశారని ఎమ్మెల్యే, ఎన్జీరంగా వర్సిటీ బోర్డ్ మెంబర్ బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపడుతున్న సంక్షేమ పాలనకు ప్రజా మద్దతు మెండుగా ఉందనేందుకు ఇదే నిదర్శనమన్నారు. కనిగిరి నియోజకవర్గంలోని 13 వార్డుల్లో ఉప ఎన్నికలు జరగ్గా 7 చోట్ల వైఎస్సార్ సీపీ మద్దతుదారులు విజయ కేతనం ఎగుర వేశారని తెలిపారు. సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అందచేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో లబ్ధి చేకూరుతుందని, ప్రజలు వైఎస్సార్‌సీపీకి అండగా నిలుస్తున్నట్లు చెప్పారు. పార్టీ శ్రేణులంతా మరింత సమన్వయంగా పనిచేసి రాబోయే ఎన్నికల్లో టీడీపీని మట్టి కరిపించేందుకు సిద్ధం కావాలన్నారు.

కారును ఢీకొన్న బైక్

● ఇద్దరికి గాయాలు

గుడ్లూరు: కారును బైక్ ఢీ కొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ సంఘటన గుడ్లూరు–తెట్టు ప్రధాన రహదారిలో చెమిడిదిపాడు అడ్డరోడ్డు వద్ద ఆదివారం జరిగింది. వివరాల్లోకి వెళితే..గుడ్లూరులో వెల్డింగ్ దుకాణం నిర్వహిస్తున్న జావేద్ తన బుల్లెట్ బైకుపై చెమిడిదిపాడు గ్రామానికి వెళ్లి తిరిగి వస్తూ గుడ్లూరు నుంచి కావలికి వెళ్లుతున్న కారును అదుపు తప్పి కొట్టాడు. దీంతో జావేద్ రోడ్డుపై పడటంతో తీవ్ర గాయాలు అయ్యాయి. కారు, బైక్ రెండు రోడ్డుకు పడమర వైపు ఉన్న వాగులో పడిపోయాయి. కారులో ఉన్న ఒకరికి గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న 108 సిబ్బంది సంఘటనా స్థలం వద్దకు చేరుకొని గాయాలైన ఇద్దరిని వాహనంలో కావలిలోని ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు.

క్రీడలతో ఐకమత్యం పెంపు


బహుమతులతో షటిల్‌టోర్నీ విజేతలు

పామూరు: క్రీడలు శారీరక దారుఢ్యాన్ని, ఐకమత్యాన్ని పెంపొందిస్తాయని ఎంపీడీఓ ఊట్ల శ్రీనివాసులు అన్నారు. పామూరులో రెండు రోజులపాటు నిర్వహించిన షటిల్‌టోర్నీ ఆదివారంతో ముగిసింది. ఈసందర్భంగా 50 ప్లస్ విభాగంలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ, చతుర్థ బహుమతులు వరుసగా రు. 10వేలు, 7వేలు, 5వేలు, రు.4వేలు వంతున షీల్డ్, మెడల్‌తోపాటు నగదును అందజేశారు. కార్యక్రమంలో డాక్టర్ నెల్లూరి రవిబాబు, డాక్టర్ కార్తీక్, నిర్వాహకులు మలిసేని నారాయణ, ప్రసాదరావు, నయీమ్, పందిటి హరీష్, మస్తాన్, క్రీడాకారులు పాల్గొన్నారు.

పాలాయికుంట డొంక రోడ్డు అభివృద్ధి


పాలాయి కుంట రోడ్డు అభివృద్ధి పనులను పర్యవేక్షిస్తున్న నాయకులు

జరుగుమల్లి: మండల కేంద్రమైన జరుగుమల్లిలో పంట పొలాలకు వెళ్లే పాలాయి కుంట డొంక రోడ్డును ఆదివారం అభివృద్ధి చేశారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చిల్ల చెట్లను తొలగించి మెరక చేసేందుకు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి జేసీబీ సమకూర్చినట్లు మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారాయణ తెలిపారు. జేసీబీకి గ్రామస్తుల ఆర్థిక సహకారంతో డీజిల్ పోసి రహదారిని బాగుచేసుకున్నట్లు చెప్పారు. జరుగుమల్లి సర్పంచి కసుకుర్తి పున్నారావు, వైస్ ఎంపీపీ పులి భిక్షాలు, మాజీ సర్పంచ్ మారెడ్డి జయరామిరెడ్డి, నాయకులు దుంపా అనిల్‌కుమార్‌రెడ్డి, దగ్గుమాటి శంకరరెడ్డి, వెంకట నర్సారెడ్డి, రామిరెడ్డి, వెంకట సుబ్బారెడ్డి పనులను పర్యవేక్షించారు.

వైభవంగా చెన్న మల్లేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ఠ

ముండ్లమూరు: మండలంలోని జమ్మలమడకలో నూతనంగా నిర్మించిన చెన్నమల్లేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఆదివారం వైభవంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి మేళతాళాలతో ఘన స్వాగతం పలికారు. బూచేపల్లి సుబ్బారెడ్డి – వెంకాయమ్మ చారిటబుల్ ట్రస్ట్, బూచేపల్లి శివప్రసాదరెడ్డి ధర్మపత్ని నందిని ఆధ్వర్యంలో అన్న ప్రాస వితరణ కార్యక్రమం జరిగింది.

స్థానిక ఉప పోరులో వైఎస్సార్ సీపీ హవా

ఏకగ్రీవంగా ఎన్నికైన వైఎస్సార్ సీపీ మద్దతుదారులు


కొమరగిరి శీనమ్మ, ఉప్పలపాడు


అన్నవరపు లక్ష్మీనారాయణ, తాటాకులపాలెం, 4వార్డు


యేసుపోగు జయమ్మ, పెదకండ్లగుంట 10వార్డు


ఉస్తేలమూరి నర్సింహులు, కూచిపూడి 4వ వార్డు


బత్తుల గోవిందయ్య, కాకర్ల 8వ వార్డు


నాళం చంద్రహాస్, పైడిపాడు 8వ వార్డు


మైలవరపు అరుణ, వాసేపల్లిపాడు 2వ వార్డు


మద్దులూరి ముసలయ్య, కందులూరు 2వ వార్డు


బండారు బ్రహ్మయ్య, విప్పగుంట 3వ వార్డు

ఉప ఎన్నికల్లో గెలు పొందిన వైఎస్సార్ సీపీ మద్దతుదారులు


పిగిలి మాల్యాద్రి, ముప్పాళ్ల 8వ వార్డు


షేక్ షాబీరా, సింగరాయకొండ 16వ వార్డు

సాక్షి నెట్‌వర్క్: పంచాయతీ ఉప ఎన్నికల పోరులోనూ వైఎస్సార్ సీపీ హవా కొనసాగింది. కొండపి నియోజకవర్గంలో ఒక సర్పంచ్, 14 వార్డులకు ఉప ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 14 వార్డుల్లో 9 మంది వైఎస్సార్ సీపీ మద్దతుదారులు, టీడీపీ మద్దతుదారు ఒకరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మిగిలిన 4 స్థానాలకు నిర్వహించిన ఎన్నికల్లో రెండు స్థానాల్లో వైఎస్సార్ సీపీ మద్దతుదారులు, ఒక స్థానంలో టీడీపీ అభ్యర్థి, మరో స్థానంలో టీడీపీ రెబెల్ అభ్యర్థి విజయం సాధించారు.

వైఎస్సార్ సీపీ మద్దతుదారులు గెలుపొందిన స్థానాలివే..

- కొండపి మండలంలోని ఉప్పలపాడు 10వ వార్డులో కొమరగిరి శీనమ్మ, చినకండ్లగుంట పంచాయతీ తాటాకులపాలెం 4వ వార్డులో అన్నవరపు లక్ష్మీనారాయణ, పెదకండ్లగుంట 10వ వార్డులో యేసుపోగు జయమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- మర్రిపూడి మండలంలోని కూచిపూడి 4వ వార్డులో ఉస్తేలమూరి నర్సింహులు, కాకర్ల పంచాయతీ 8వ వార్డులో బత్తుల గోవిందయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- జరుగుమల్లి మండలంలోని పైడిపాడు గ్రామం 8వ వార్డులో నాళం చంద్రహాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- టంగుటూరు మండలంలోని వాసేపల్లిపాడు 2వ వార్డులో మైలవరపు అరుణ, కందులూరు 2వ వార్డు లో మద్దులూరి ముసలయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.
- పొన్నలూరు మండలం విప్పగుంట పంచాయతీ 3వ వార్డులో బండారు బ్రహ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముప్పాళ్ల పంచాయతీ 8వ వార్డులో ఉప ఎన్నిక నిర్వహించగా వైఎస్సార్‌సీపీ సానుభూతిపరుడు పిగిలి మాల్యాద్రి 50 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.
- సింగరాయకొండ పంచాయతీలోని 16వ వార్డులో వైఎస్సార్ సీపీ మద్దతుదారు షేక్ షాబీరా 262 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

ఈ వార్డులో 860 ఓట్లు ఉండగా 414 ఓట్లు పోలయ్యాయి. వైఎస్సార్ సీపీ మద్దతుదారు షాబీరాకు 336 ఓట్లు, జనసేన తరఫు అభ్యర్థి షేక్ షకీలాకు 74 పోలయ్యాయి.


పాతకుంట మనోజ్ఞ, వంగపాగపాడు


ముక్కు ఈశ్వరమ్మ, పి.రాళ్లపల్లి


కుమ్మరికుంట మరియమ్మ, పందువ


రాచపూడి ప్రమీల, కోవిలంపాడు

● 13 వార్డుల్లో 7 వార్డులు వైఎస్సార్ సీపీ మద్దతుదారుల కైవసం


ఉప్పుటూరి మాల్యాద్రి, వెంగనకుంట్ల


పులా రమణమ్మ, తూర్పు కట్టకిందపల్లి


చెన్నుపాటి అనూషా, పెద అలవలపాడు

కనిగిరి రూరల్: నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో జరిగిన పంచాయతీ ఉప ఎన్నికల ఫలితాల్లో వైఎస్సార్ సీపీ మద్దతుదారుల హవా సాగింది. మొత్తం ఆరు మండలాల్లో 13 పంచాయతీల్లోని 14 వార్డులకు ఉప ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వగా, పామూరు మండలంలోని మోపాడు పంచాయతీ 6వ వార్డుకు నామినేషన్ ఎవరు వేయలేదు. దీంతో అక్కడ ఎన్నిక జరగలేదు. మిగతా 13 పంచాయతీల్లోని 13 వార్డుల్లో ఉప ఎన్నికల పోరు సాగింది. అందులో 7 స్థానాలను వైఎస్సార్ సీపీ మద్దుతుదారులు కైవసం చేసుకున్నారు. 6 వార్డుల్లో వైఎస్సార్ సీపీ మద్దతుదారులు ఏకగ్రీవం కాగా, ఒక చోట ఎన్నికల్లో విజయం సాధించారు. టీడీపీ మద్దతుదారులు మూడు చోట్ల ఏక గ్రీవం కాగా, మూడు చోట్ల ఎన్నికల్లో గెలిచారు. కనిగిరి మండలంలో రెండు వార్డులకు ఉప ఎన్నికలు జరగ్గా.. వంగపాడు పంచాయతీలోని 6వ వార్డులో వైఎస్సార్ సీపీ మద్దతుదారు పాతకుంట మనోజ్ఞ ఏకగ్రీవంగా గెలిచింది. వెలిగండ్ల మండలంలోని 3 వార్డులకు ఉప ఎన్నికలు జరగ్గా అందులో రెండు వార్డుల్లో వైఎస్సార్ సీపీ మద్దుతుదారులు గెలిచారు. రాళ్లపల్లి పంచాయతీ 11వ వార్డుకు ముక్కు ఈశ్వరమ్మ ఏకగ్రీవం కాగా, పందువ పంచాయతీలో కుమ్మరికుంట మరియమ్మ విజయం సాధించింది. పీసీపల్లి మండలంలో మూడు చోట్ల వార్డు ఎన్నికలు జరగ్గా పెద అలవలపాడు పంచాయతీలో వైఎస్సార్ సీపీ మద్దుతుదారు చెన్నుపాటి అనుషా ఏకగ్రీవమైంది. పామూరు మండలంలోని తూర్పు కట్టకిందపల్లిలో వైఎస్సార్ సీపీ మద్దుతుదారు పులా రమణమ్మ ఏకగ్రీవమైంది. సీఎస్‌పురం మండలంలో 3 వార్డులకు ఎన్నికలు జరగ్గా అందులో రెండు చోట్ల వైఎస్సార్ సీపీ మద్దుతుదారులు గెలిచారు. వెంగనకుంట్ల 6వ వార్డులో ఉప్పూటూరి మాల్యాద్రి, కోవిలంపాడులో రాచపుడి పరిమళ ఏకగ్రీవమయ్యారు.

మూడు స్థానాల్లో వైఎస్సార్ సీపీ మద్దతుదారుల హవా


వి.మహేంద్ర


ఉప్పు వెంకటేశ్వర్లు


ఆత్మకూరి కోటేశ్వరమ్మ

కందుకూరు: పంచాయతీల్లో ఉప ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మద్దతుదారులు హవా కొనసాగించారు. ఐదు వార్డు మెంబర్ స్థానాలకు అధికారులు ఉప ఎన్నికలను షెడ్యూల్ విడుదల చేయగా వాటిలో మూడు స్థానాలను వైఎస్సార్ సీపీ మద్దతు దారులు ఏకగ్రీవంగా గెలుచుకున్నారు. మరో రెండు స్థానాల్లో మాత్రమే తెలుగుదేశం మద్దతుదారులు గెలుపొందారు. నియోజకవర్గంలో కందుకూరు, గుడ్లూరు, ఉలవపాడు, లింగసముద్రం మండలాల్లోని జిల్లెలమూడి, చేవూరు, ఆత్మకూరు, విశ్వనాథపురం, చినపవని పంచాయతీల్లో ఖాళీ అయిన వార్డు సభ్యుని స్థానాలకు ఈనెల 19వ తేదీన ఎన్నికల సంఘం ఉప ఎన్నికలు నిర్వహించింది. కందుకూరు మండలం జిల్లెలమూడి పంచాయతీలోని 6వ వార్డులో వైఎస్సార్ సీపీ మద్దతుదారుడు వి. మహేంద్ర ఏకగ్రీవంగా ఎన్నికైయ్యాడు. గుడ్లూరు మండలం చేవూరు పంచాయతీ 1వ వార్డు నుంచి వైఎస్సార్ సీపీ మద్దతుదారుడు ఉప్పు వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. లింగసముద్రం మండలం విశ్వనాథపురం పంచాయతీ 6వ వార్డుకు నుంచి వైఎస్సార్ సీపీ మద్దతుతో ఆత్మకూరి కోటేశ్వరమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జరిగిన రెండు స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా టీడీపీ మద్దతుదారులు విజయం సాధించారు.

సెమినార్‌ను అడ్డుకోవడం దారుణం


నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

కందుకూరు: ఢిల్లో వియ్–20 సమ్మిట్ పేరుతో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజాసంఘాలు నిర్వహిస్తున్న సెమినార్‌ను అడ్డుకోవడం దారుణమని సీపీఎం నాయకులు ఎస్ఏ గౌస్ అన్నారు. సెమినార్‌ను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ ఆదివారం స్థానిక పోస్టాఫీస్ సెంటర్‌లో సీపీఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో ఢిల్లీ పోలీసులు సెమినార్‌ను అడ్డుకోవడంతో పాటు, ఆఫీసు గేట్లకు తాళాలు వేసి అడ్డుకోవడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా ఉన్నాయని, రాజకీయాలకు అతీతంగా అన్ని ప్రజా సంఘాలు కలిసి సెమినార్‌ను నిర్వహిస్తున్నాయని అడ్డుకోవడం సరైన విధానం కాదన్నారు. ప్రజాస్వామ హక్కులను, మేధావులను, ప్రశ్నించేవారిని అణగదొక్కేందుకు కేంద్రం ప్రయత్నించడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం అనేక ప్రజా వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి ప్రజా, కార్మిక పోరాటాలను అడ్డుకోవాలని చూస్తుందని, కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని కోరారు. సీపీఎం వలేటివారిపాలెం, ఉలవపాడు మండలాల ఇన్‌చార్జి జీవీబీ కుమార్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె మున్వర్‌సుల్తానా, ఎం పద్మ, దాసరి రామమ్మూర్తి, టి వెంకట్రావ్, మెడబలిమి ప్రసాద్, డియం రాయుడు, పివి రామారావు, జి. శ్రీనివాసులు, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

అంకమ్మతల్లి ఆలయానికి విరాళాలు


విరాళం అందజేస్తున్న భక్తులు

కందుకూరు: గ్రామదేవత అంకమ్మతల్లికి ఆదివారం భక్తుల నుంచి భారీగా విరాళాలు సమకూరాయి. ఆలయ పునర్నిమానంలో భాగంగా సెప్టెంబర్ 7వ తేదీన అమ్మవారి విగ్రహ ప్రతిష్టా మహోత్సవం జరగనుంది. ఈ నేపథ్యంలో అమ్మవారి పాదాల చెంత ఉంచే బంగారుయంత్ర తయారీకి అవసరమైన బంగారాన్ని భక్తులు పెద్ద ఎత్తున విరాళం రూపంలో ఆదివారం అందించారు. దీనిలో భాగంగా పట్టణానికి చెందిన ద్రోణాదుల అజయ్‌కుమార్, శ్రీదేవి దంపతులు, కొచ్చర్ల శ్రీహరి, అనూరాధ దంపతులు, ద్రోణాదుల అశోక్, శారద దంపతులు, ఉమామహేశ్వరి, రవిబాబు దంపతులు, సికా పెదఓబయ్య, చెంచమ్మ దంపతులు, మద్ది శ్రీలక్ష్మమ్మ రూ.6250 చొప్పున అందజేశారు. అదే విధంగా అద్దంకి మనోహరరావు, రూపశ్రీ దంపతులు రూ.5,116, ముప్పరాజు సుభాని, హేమా దంపతులు రూ.5,116 ఇచ్చారు. సిగ ప్రభాకర్, అరుణ దంపతులు 7వ తేదీ జరిగే అన్నదానికి రూ. 6500 విరాళం అందించారు. దూబిశెట్టి శ్రీనివాసులు, శ్రీలక్ష్మీ దంపతులు, గూడూరు కల్పన, రంనాథ్ రూ 6250 చొప్పున ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఎనిమిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొడాలి కోటేశ్వరరావు, గాండ్ల శ్రీనివాసులు, మంచిరాజు మురళీ మోహన్, మాదాల మాల్యాద్రి, ఆవుల మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గంగాభవానీ తిరునాళ్ల


పూజల్లో పాల్గొన్న నాయకులు, భక్తులు

పామూరు: మండలంలోని వగ్గంపల్లె గ్రామంలో గంగాభవానీ తిరునాళ్ల, ఆలయ 14వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గంగాభవానీ మూలవిగ్రహమూర్తికి అభిషేకం నిర్వహించి వేద మంత్రాల నడుమ విశిష్ట పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి కుంకుమపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పొంగళ్లను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదానం నిర్వహించారు. పూజల్లో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, జాజుల గురమ్మ, మాల్యాద్రి, జంబు క్రిష్ణ, దేగా నాగరాజు, నాగేశ్వరరావు, జంబు వేణుగోపాల్, గుమ్మళ్ల వెంకటేశ్వర్లు, రవీంద్ర, దేగా జాలయ్య, భక్తులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో గోపూజ, మహా నివేదన


మహానివేదనతో ప్రదక్షిణలు చేస్తున్న అర్చకులు, కమిటీ, ఈఓ, భక్తులు


గోపూజలో పాల్గొన్న ఆలయ కమిటీ, ఈఓ, భక్తులు

సీఎస్‌పురం (పామూరు): మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం మహానివేదన, గోపూజ అర్చకులు మంకాల సత్యనారాయణ వేదమంత్రాలతో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గోవును శుచిచేసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం నారాయణస్వామి మూలవిగ్రహమూర్తికి నిర్వహించారు. ఈసందర్భంగా స్వామిని గర్భాలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. అనంతరం భజంత్రీల మేళతాళా లనడుమ బెల్లంపొంగలిని మహానివేదనగా సమర్పించేందుకు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి పొంగలిని స్వామికి నైవేద్యంగా సమర్పించారు. పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకోగా దేవస్థాన కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చినఆదినారాయణ, ఈఓ జి.రమణారెడ్డి, కమిటీ సభ్యులు దుగ్గిరెడ్డి జయరెడ్డి, మంచికంటి మధుసూదనరావు, కొమ్మినేని వెంకటరావు, భక్తులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కోటా సత్యమాంబదేవికి ప్రత్యేక పూజలు

బేస్తవారిపేట: మండలంలోని గొట్టమిండ్ల కోటా సత్యమాంబదేవి, బేస్తవారిపేట, పాపాయిపల్లె గ్రామాల్లోని పోలేరమ్మ ఆలయాల్లో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కోటా సత్యమాంబదేవి ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. పలు గ్రామాల భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకున్నారు.

గుంటిగంగా భవానికి ప్రత్యేక పూజలు

తాళ్లూరు (ముండ్లమూరు): జిల్లాలో ప్రసిద్ధి గాంచిన గుంటి గంగాభవాని అమ్మవారికి భక్తులు ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు విజయలక్ష్మి, ప్రకాశరావు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు 10 చీరెలు సమర్పించారు. ఆలయానికి 6905 రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆర్ఏ శ్రీనివాసరావు తెలిపారు. ఈఓ ఏబీ భాస్కరరెడ్డి, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ కటకంశెట్టి శ్రీనివాసరావులు ఏర్పాట్లు చేశారు.

పోలేరమ్మ తల్లికి ప్రత్యేక పూజలు


ప్రత్యేక అలంకరణలో పోలేరమ్మ తల్లి

జరుగుమల్లి: మండలంలోని కామేపల్లి పోలేరమ్మ ఆలయంలో ఆదివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృత అభిషేకం, విశేష పుష్పాలంకరణనుబ ఆలయ అర్చకుడు శ్రీనివాసశర్మ నిర్వహించారు. భక్తులు ఆలయ ప్రాంగణంలో పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యంగా సమర్పించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ చైర్మన్ సూరంపల్లి కొండయ్య, ఈఓ రావెళ్ల శివశంకర్ సౌకర్యాలు కల్పించారు.


పొంగళ్లు పెట్టి మెక్కులు చెల్లిస్తున్న భక్తులు

నవధాన్యాలు వేయండి.. భూసారం పెంచండి


ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు వివరిస్తున్న ఐసీఆర్పీ శృతి

టంగుటూరు: నవధాన్యాల సాగుతో భూమి సారవంతంగా మారుతుందని, తద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని ప్రకృతి వ్యవసాయాధికారులు పేర్కొన్నారు. టంగుటూరు మండలంలోని ఎం.నిడమనూరు గ్రామంలో రైతు సాధికార సంస్థ ఏపీసీఎన్ఎఫ్ ఆధ్వర్యంలో బెజవాడ శశికాంత్ పొలంలో ఘనజీవామృతం, బీజామృతం, బంకమట్టి, బూడిదలో 20 రకాల విత్తనాలను విత్తన గుళికలుగా చేసి వెదబెట్టారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది శృతి మాట్లాడుతూ.. వర్షం కురిసిన తర్వాత నవ ధాన్యాలు చల్లితే మొలక వచ్చిన 45 రోజుల తర్వాత పశువుల మేతగా ఉపయోగించుకోవచ్చన్నారు. పంటను కలియ దున్నితే భూసారం పెరుగుతుందని తద్వారా పంట మార్పిడి కూడా జరుగుతుందని వివరించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ఆచరిస్తే తక్కువ ఖర్చుతో పంట అధిక దిగుబడి సాధించవచ్చని చెప్పారు. కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయాధికారులు ఎల్1 వెంకట్రావు, ఎల్2 విజయలక్ష్మి, ఐసీఆర్పీలు శృతి, సుజాత, మరియమ్మ, జ్యోత్స్న, గ్రామ రైతులు పాల్గొన్నారు.